www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 7 డిసెంబర్ 2022
5
అన్నమయ్య

పునరావాస గ్రామాలను తరలించండి : జెసి

ఓబులవారిపల్లి: మండల పరిధిలో మండంపేట గ్రామాల ప్రాంతాల్లో డేంజర్ జోన్‌లో ఉన్న మూడు గ్రామాలను వెంటనే ఖాళీ చేయాలని తహశీల్దార్, ఎపిఎండిసి అధికారులకు జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా తెలిపారు. మంగళవారం పునరావాసం కల్పించిన స్థలాన్ని జెసి పరిశీలించారు. గ్రామ ప్రజలకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పునరావాసం ప్రాంతంలో గ్రామాలు ప్రజలు వుండే విధంగా స్థలం ఏర్పాటు చేసినట్టు తహశీల్దార్ పేర్కొన్నారు. గ్రామ పెద్దలు జాయింట్ కలెక్టర్‌కు సమస్యపై వినతిపత్రం సమర్పించారు. నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి, తహశీల్దార్ పీరుమున్ని, ఎపిఎండిసి అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

జెసికి వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

22, 23న సిఐటియు జిల్లా ప్రథమ మహాసభలు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు, ఆశా కార్యకర్తలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సిఐటియు అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలు ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా కన్వీనర్ ఎ.రామాంజులు పేర్కొన్నారు. మంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ యండపల్లి పి హెచ్‌సి కమిటీ అధ్యక్షురాలు ఎం. రమాదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల వేతనాలు, బడ్జెట్ పెంచాలని కోరారు. జిల్లాలోని 47 పిహెచ్‌సిలలో ఆశావర్కర్ల పై ఎఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పి వేధింపులు అధికమయ్యాయని పేర్కొన్నారు. తమ సొంత పనులు చేయకుంటే విధులకు సక్రమంగా రాలేదని, లేనిపోని ఉన్నత స్థాయి అధికారులకు పిర్యాదు చేసి మా నకిలీ వేధింపులకు గురిచేయడం తగదన్నారు. ఫేస్ అటెండెన్స్, బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని ఒక సచివాలయానికి ఒక ఆశా కేటాయిస్తే రాష్ట్రంలో ఇరవై వేల ఆశా ఉద్యోగ భద్రత ఏంటని ప్రశ్నించారు. దీని మీద ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని స్థానిక సమస్యలు పరిష్కారానికి అధికారులకు, ఆశాలకు తమ సంఘం తరఫున సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలివ్వాలని, ఈఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యంతో పాటు రిటైర్ అయిన, చనిపోయిన ఆశా స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం ఇవ్వాలని చెప్పారు. రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ సౌకర్యం రూ. 3లక్షలు ఇవ్వాలని తెలిపారు. మహిళా ఉద్యోగి ప్రమతి సెలవు నోచుకోక వేతనం కోల్పోతున్నారని తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా మహాసభల కరపత్రాలు ఆశా వర్కర్లతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ యస్. ఫయాజ్, ఆశావర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సునంద, వైస్ ప్రెసిడెంట్ గంగాదేవి, సహాయ కార్యదర్శి రెడ్డిరాణి, కోశాధికారి గీతాంజలి, ప్రసన్న, ఉమాదేవి రామాంజులమ్మ, చంద్రకళ, శ్రీదేవి సరస్వతి, జ్యోతి, పద్మావతి పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనతోనే సర్వతోముఖాభివృద్ధి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి రాయచోటి

పరిశ్రమల స్థాపనతో జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తమ ఛాంబర్‌లో జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి ఇప్పటి వరకు 1408 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో 1355 పూర్తి చేశామన్నారు. గడువులోపల పరిశీలించాల్సిన అర్జీలు 6 ఉన్నాయని, వీటిని తర్వగా పరిష్కరించాలని తెలిపారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ -2015-20 , ఐడిపి 2020 – 23 స్కీముల కింద జనరల్ అభ్యర్థులకు 3 పరిశ్రమలకు గాను రూ. 41, 16, 693 పెట్టుబడి రాయితీ కింద, విద్యుత్ రాయితీ కింద 3 పరిశ్రమలకు రూ. 5,04,702/- ,1 పరిశ్రమకు వడ్డీ రాయితీ రూ. 2,31,124 మంజూరు చేశామన్నారు. వైఎస్‌ఆర్ జగనన్న బడుగు వికాసం కింద 7 యూనిట్లకు (వాహనాలు) పెట్టుబడి రాయితీకి సంబంధించి రూ. 1,39,83,33 మంజూరు చేశామన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 59 యూనిట్ లకు గాను రూ.4,12,13,000/- బ్యాంకులు రుణ మంజూరైందని తెలిపారు. ఇంకా వివిధ బ్యాంకులలో పెండింగ్లో ఉన్న 393 దరఖాస్తులను బ్యాంకుల ద్వారా రుణ మంజూరు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ప్లాఫ్యాయా జిల్లా కో-ఆర్డినేటర్‌గా కె.మధుబాబును నియమించినట్లు కమిటీ ఆమోదించింది. జిల్లాలో ఇప్పటి వరకు 8 ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నెలకు ఒకటి చొప్పున నిర్వహించామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జె.నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, డిపిఒ ధనలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర, జిల్లా రవాణాశాఖ అధికారి సీతారామిరెడ్డి, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జగదీష్, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

ఉద్యోగుల తొలగింపు దారుణం : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం దారుణమని సిఐటియు జిల్లా కార్యదర్శి విమర్శించారు. జిఒను నిరసిస్తూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక తొలగించడం సమంజసం కాదని పేర్కొన్నారు. 10 సంవత్సరాల లోపు అనుభవం కలిగిన కార్మికులందరినీ తొలగించే జిఒను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నా ఉద్యోగులను తొలగించాలన్నది సరికాదని తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడమే కాకుండా కాంట్రాక్టు వ్యవస్థను తొలగించిందని గుర్తు చేశారు. కేరళలో కనీస వేతనం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తొలగిస్తాం అనే మాట వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాల్లో ఏమి జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.ార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.ఓబయ్య, కే.ప్రసాద్, పి.వెంకటరమణ, ఎం.వెంకటరమణ, ఎం.రెడ్డయ్య, బాలాజీ, పెంచలయ్య, లక్ష్మీదేవి, సాలమ్మ, ప్రమీల, మధు పాల్గొన్నారు.

నేతన్నలకు బాసటగా ఉదయరవి క్రియేషన్స్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బెంగళూరు కేంద్రంగా ఎన్నో ఏళ్లుగా నేతన్నలకు బాసటగా నిలిచేందుకు శారీరక శ్రమను తగ్గించి ఆరోగ్యంగా ఉంచడానికి ఉదయరవి క్రియేషన్స్ పాటుపడుతోందని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు పాల్గొన్నారు. మంగళవారం ఉదయరవి ఎగ్జిబిషన్ జాకార్డ్ సందర్భంగా నాణ్యమైన సేవలను అందించే లక్ష్యంగా మదనపల్లెలో ఓ ప్రైవేటు కళ్యాణ మండపం వద్ద ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉదయరవి సంస్థ హ్యాండ్ లూమ్స్, పవర్ లూమ్‌లకు సంభందించిన ఎన్నో కొత్త కొత్త టెక్నాలజీని ఉపయోగించి నేతన్నలకు దోహద పడుతోందన్నారు. గతంలో చేతితోనే వేసే విధంగా ఉండటం వల్ల ఆరోగ్యం దెబ్బ తినేదని కానీ ఇప్పటి టెక్నాలజీ ద్వారా సులభ రీతిలో కష్టం తక్కువ ఆదాయం ఎక్కువ సంపాదించుకోవచ్చన్నారు. మదనపల్లెలో నరసింహ సంస్థ ప్రతినిధిగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉంటారని వారి సేవలు అందరూ వినియోగించుకోవాలని, ఉదయరవి క్రియేషన్స్ మున్ముందు ఇంకా గొప్ప ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు.

9న మెగా జాబ్ మేళా

రాయచోటి: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, ప్రభుత్వ విప్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, రాయచోటి శాసనసభ సభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి సహకారంతో ఈనెల 8న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గిరీష పి ఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెగా జాబ్ మేళా బహుళ జాతీ 25 కంపెనీలు పాల్గొంటున్నాయని, వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9381069980 మరియు 7799587687 , 9177143181లలో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

ప్రజాశక్తి-నందలూరు

మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్వే నెంబర్ 411 సంబంధించి గయాలు (ప్రభుత్వ భూమి) 11 సెంట్లును స్థానిక వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఈ భూమి కడప చెన్నై ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడంతో మార్కెట్లో ఈ స్థలం విలువ రూ.కోటికి పైగా ధర పలుకుతోంది. ఈ స్థలాన్ని కాపాడి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ అవసరాలకు, ప్రజల అవసరాలకు పనికొచ్చే అవకాశం ఉంది. నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీకి సంబంధించిన సచివాలయాలు సైతం ప్రజలకు అందుబాటులో లేని చోట నిర్మాణం అవుతున్నాయి. ఇటువంటి స్థలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటుందని స్థానికులు అనుకుంటున్నారు. ఈ విషయమై తహశీల్దార్ ఉదయశంకర్‌రాజును వివరణ కోరగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు. సర్వేయర్, విఆర్‌ఓతో స్థలాన్ని పరిశీలించి బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం

హోమ్‌గార్డుల సేవలు ప్రశంసనీయం : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పోలీసుల వ్యవస్థలో హోమ్‌గార్డులు నిస్వార్థంగా సేవలందిస్తున్నారని ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో 60వ హోమ్‌గార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై హోమ్‌గార్డుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధుల్లో మంచి పనితీరు కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోంగార్డ్స్ సహకారం లేకుండా మంచి పోలీసింగ్ సాధ్యం కాదని అన్నారు. పోలీసులతో సమానంగా హోమ్‌గార్డుల సేవలు అభినందనీయమన్నారు. 1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హోమ్‌గార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని చెప్పారు. ఎన్నో ఏళ్ల నుంచి బెక్కిల్, సిసి టిఎన్ఎస్, కోర్టు డ్యూటీలు, కంప్యూటర్, బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సాధారణం మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటిలో చక్కగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. అవినీతి అక్రమాలకు దూరంగా ఉండి పారదర్శకంగా నిజాయితీగా పనిచేయాలన్నారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి అంకితభావంతో పనిచేయాలన్నారు. పోలీసు సిబ్బందితో సమానంగానే హోమ్‌గార్డుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలతో పాటు జ్ఞాపికలను అందించారు. క్రీడల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి డాక్టర్ వి.బి. రాజ్ కమల్, రాయచోటి డిఎస్‌పి పి.శ్రీధర్, ఎఆర్ డిఎస్‌పి కృష్ణమోహన్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, డిసి ఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్‌ఐలు, పోలీసు సిబ్బంది, హోమ్‌గార్డులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ప్రజాగ్రహం కనిపిస్తోంది : ఆర్‌ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వంపై ప్రజాగ్రహం కనిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 6, 7వ వార్డులలో 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ అసమర్థ వైసిపి పాలనలో అన్ని రకాల ధరలు, ఛార్జీలు పెంచేశారని చెప్పారు. నిరుద్యోగుల సంఖ్యను అధికం చేశారని, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని ఆరోపించారు. మూడున్నరేళ్ల వైసిపి పాలనలో ప్రతి అంశమూ జనాగ్రహాన్ని గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై అసంతృపి ప్రజల్లో అధికమైందన్నారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించి ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి మాజీ చైర్మన్ హుస్సేన్, తెలుగుదేశం పార్టీ 6వ వార్డు అధ్యక్షుడు జాఫర్, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు సలీం, పట్టణ అధ్యక్షుడు అతావుల్లా, ఐటిడిపి పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్, జావీద్, తెలుగు యువత పార్లమెంటరీ కార్యదర్శి జావీద్, క్లస్టర్ ఇన్‌ఛార్జి సత్య రెడ్డి, పట్టణ మైనార్టీ మహిళా నాయకురాలు నసీబ్‌జాన్, రెడ్డి ప్యారి, తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ నాయకుడు ఇలియాస్ పాల్గొన్నారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మృతి చెందిన కానిస్టేబుల్ రెడ్డయ్యరాజు

అర్బన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రెడ్డయ్యరాజు (38) అనే కానిస్టేబుల్ మంగళవారం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మార్గమధ్యంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్‌ఐలు నరసింహారెడ్డి, మహమ్మద్ రఫీ ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య

ప్రజాశక్తి-పీలేరు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య అన్నారు. మంగళవారం కెవి పల్లి మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను, వివిధ జాతీయ ఆరోగ్య కార్యకమాల అమలు తీరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని కాన్పుల గది, ఇన్ పేషెంట్ వార్డ్, ఫార్మసీ స్టోర్, ల్యాబొరేటరీలను పరిశీలించారు. అనంతరం ఆశ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వైద్య శాఖలో పనిచేయడమంటే చాలా పవిత్రమైన వృత్తిగా భావించి సేవలందించాలన్నారు. గర్భవతుల నమోదు చేసి, వారిలో రక్తహీనత లేకుండ చర్యలు చేపట్టాలని ఆదేశించినారు. పిల్లలందరికి వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు అందజేయాలని, మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ పొందని వారిని గుర్తించి, వారికి వెంటనే వ్యాక్సీన్ వేయాలన్నారు. 'సాన్స్' కార్యక్రమంలో భాగంగా న్యుమోనియా కేసులను గుర్తించి, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన పెంచాలని సూచించారు. టిబి రోగులకు పోషకాహారం స్వచ్ఛందగా అందించే దాతలను గుర్తించి నిక్షయ్ మిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

గర్నిమిట్ట పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ఒ కొండయ్య

కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్యామల, జిల్లా కార్యాలయ హెల్త్ ఎడ్యుకేటర్ బలరామ రాజు, యన్.సి.డి. సెల్ లక్ష్మీనారాయణ, సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మీ, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి కృష్ణమ్మ, పర్యవేక్షకులు పురుషోత్తం, చెన్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా కళా ఉత్సవ్

ప్రజాశక్తి -రాయచోటి

స్థానిక నేతాజీ సర్కిల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం కళా ఉత్సవ్- 2022 పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రాయచోటి ఉప విద్యాశాఖాధికారిని బి.వరలక్ష్మి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ పోటీలలో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలలో చదువుతున్న 9,10,11,12 తరగతుల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను మొత్తం పది విభాగాలలో నిర్వస్తున్నారు. శాస్త్రీయ సంగీతం, జానపద సంగీతం, డ్రమ్ము ,తబలా, కంజీర, కాంగో వంటి వాయిద్య పరికరాలు వాయించడం భరతనాట్యం, కూచిపూడి వంటి శాస్త్రీయ నృత్యాలు నిర్వహించారు. మొదట సాంప్రదాయ, శాస్త్రీయ సంగీత నేపథ్యంలో విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు పలువరిని ఆకర్షించాయి. గ్రామీణ, గిరిజన నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులు వేసిన జానపద నృత్యాలు ఆహ్లాదకరంగా కళా ఉత్సవ్- 2022 పోటీలను శిఖరాగ్రభాగాన నిలిపాయి. మొదటి రోజు 46 మంది విద్యార్థిని విద్యార్థులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. 7వ తేదీ కూడా కొనసాగనున్నాయి. డివిజన్ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలను ఈనెల 9న రాయచోటిలోని డైట్ విద్యా కేంద్రంలో నిర్వహించనున్నారు. పోటీలను ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, రెడ్డన్న, నిర్మల, అనిత, గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, శ్యామల, శశికళ, పద్మావతి, ఉపాధ్యాయులు కొండూరు శ్రీనివాసరాజు, పాలెం రాజా తదితరులు పర్యవేక్షించారు.

బిటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు

ప్రజాశక్తి - రాయచోటి

బిటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన శ్రీనివాస్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. మనోజ్‌కుమార్, కె. మోహన్‌రావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పరిస్థితి ప్రస్తుతం అగమ్య గోచరంగా మారిందని, పిఎఫ్ రుణాలు, ఎపిజిఎల్ఐ రుణాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సంపాదిత సెలవులు నగదుగా మార్చుకోవడం లాంటి కనీస అవసరాలకు ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి ఎదురు చూడ్డం రివాజుగా మారిందని పేర్కొన్నారు. యాప్స్‌తో ఉపాధ్యాయుల పనిభారం పెరిగిందని తెలిపారు.

మురుగు కాలువను తలపిస్తున్న కెవిపల్లె గ్రామంలోని రోడ్డు

కనీస సౌకర్యాలకు నోచని పికెపల్లి

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని ప్యారంపల్లి కనీస సౌకర్యాలలకు కూడా నోచుకోలేదు. పంచాయతీలోని పెడకంటి కొత్తపల్లెలో వీధులను చూస్తే కాలువలను తలపిస్తున్నాయి. ఎటు చూపినా రోడ్లపై మురుగు నీరు వరదలా ప్రవహిస్తోంది. ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు ఓట్ల కోసం ఈ గ్రామానికి వచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కన్నెత్తి కూడా చూడలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నాయకులు తుంగలో తొక్కారు. అస్థవ్యస్త డ్రెయినేజీ వల్ల వీధులన్నీ దుర్గంధభరితంగా తయారయ్యాయి. వీధుల్లో నడిచివెళ్లాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో దోమలు వ్యాప్తి చెందుతుండటంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులకి గురై చాలా ఇబ్బందులు పడుతున్నారు. పెరంపల్లి సర్పంచ్‌కు మాత్రం ఆ గ్రామం ఒకటి ఉందనే ఆలోచన కూడా చేయడంలేదనిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులైనా స్పందించి గ్రామంలో రోడ్లు, మురుగు కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

రాయచోటి టౌన్ : ఈ నెల 12, 13 తేదీలలో స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో నిర్వహించే జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆర్‌ఎస్‌యు నియోజవర్గ అధ్యక్షుడు జైసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వరరావు చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యు నాయకులు హరి, మహేష్, తరుణ్ పాల్గొన్నారు.

బాలికల వసతి గృహ ప్రధాన గేట్ భద్రమేనా..?

ప్రజాశక్తి - గాలివీడు

పట్టణంలోని బిసి బాలికల వసతి గృహ ప్రధాన రహదారి గేట్ భద్రమేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రెండు గోడల మధ్య గేట్‌ను అమర్చారు. దీన్ని కదిలిస్తే పడిపోయేలా ఉంది. ఈ పరిస్థితుల్లో విద్యార్థినులు ఉన్న వసతిగృహంలో వారికేమాత్రం భద్రత ఉంటుందో ఒక సారి ఆలోచించాలి. బాలికల వసతి గృహంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు దాదాపు 120 మంది విద్యార్థినులు ఉన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలకు ప్రహరీ, అదనపు తరగతి గదులను నిర్మిస్తోంది. అయితే ఇక్కడ విద్యార్థినులకు సరైన రక్షణలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వసతి గృహానికి సరైన గేట్ ఏర్పాటు చేయాలని బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బాలికల వసతి గృహానికి సక్రమంగాలేని గేటు

జాతీయ స్థాయి తేక్వాండోలో పతకాల పంట

క్రీడాకారులకు పతకాలు అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు గోవాలో జరిగిన పదవ జాతీయ స్థాయి తేక్వాండో యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్-2022 పోటీలలో పట్టణానికి చెందిన ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో పతకాలు సాధించారని అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్ తెలిపారు. ఎనిమిది మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనగా అందరూ పతకాలు సాధించారన్నారు. నాలుగు స్వర్ణ పతకాలు, రెండు రజతం, రెండు కాంస్య పతకాలను క్రీడాకారులు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన వారిలో 35 కిలోల విభాగంలో డి.చరణ్ సహస్ర తేజ్, సి.గీతేష్‌రెడ్డి, స్వర్ణం, సీనియర్ విభాగంలో బి.సుజాత, టి.చంద్ర శేఖర్‌లు స్వర్ణ పతకాలు సాధించగా కె.రమేష్, సుహాసిని రజతం, హర్షవర్ధన్ చౌదరి, వర్షిత కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి : ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిఎంసి కల్యాణ మంటపంలో క్రీడాకా రులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఊటుకూరు ఎంపిటిసి నాగ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ రెడ్డిమాసి రమేష్ నాయుడు పాల్గొని క్రీడాకారులకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను ఆదరించాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తే మన ప్రాంత కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే సత్తా వారిలో ఉందని తెలిపారు. 25 సంవత్సరాలుగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణనిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎందరో క్రీడాకారులను సునీల్ మాస్టర్ తీర్చిదిద్దారని, వారికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఉపాధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, సంయుక్త కార్యదర్శి ఉమాశంకర్, కోశాధికారి ఏ.చంద్ర, గౌరవ సలహాదారులు టి.చంద్రశేఖర్, వర్ల నరసింహులు, కె.గంగారామ్, దుర్గయ్య, మార్కండేయ రాజు, మేడా చరణ్ కుమార్‌రెడ్డిపాల్గొన్నారు.

మాట్లాడుతున్న దశరథ రామిరెడ్డి

విభిన్న ప్రతిభావంతులకు నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విభిన్నప్రతిభావంతులకు తమ పనులు తాము చేసుకోవడానికి ఉపకరణాలు దోహదపడతాయని సమగ్ర శిక్ష జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని భవిత సెంటర్ ఆవరణంలో మంగళవారం దివ్యాంగులకు ఉచిత వైద్య పరీక్షల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు వారి తల్లిదండ్రులు అండగా నిలవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన భవిత కేంద్రాలకు వారిని క్రమం తప్పక తీసుకురావాలని కోరారు. భవిత సెంటర్లో వారికి ఉచిత విద్యతోపాటు ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రతి ఏడాది దివ్యాంగులకు ఉచిత వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి జిల్లాసర్వజనఆసుపత్రి నుంచి నిపుణులైన వైద్యులు హాజరయ్యారు. రాజంపేట సమీప మండలాల నుంచి విచ్చేసిన దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన పరికరాలను సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ రఘునాథరాజు, జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పరిమళ, లయన్స్ క్లబ్ సభ్యులు అబ్దుల్లా, ప్రభుత్వ డాక్టర్ మాధవరెడ్డి, రిమ్స్ఆడియాలజిస్ట్ ఆయేషా మండలాల ఐఈ ఆర్పిలు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా పోతినేని

కలికిరి : బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు (వర్కింగ్ ప్రెసిడెంట్)గా పోతినేని కుమార్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక అయ్యారు. మంగళవారం గుంటూరులో రాష్ట్ర బిసిఇఎఫ్ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకత్వం చర్చించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుమార్ యాదవ్ నియామకాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి ప్రకటించారు. ఈయన నియామకం పట్ల బీసీ ఉద్యోగులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. బిసిఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బట్ట భాస్కర్ వ్యవస్థాపక అధ్యక్షులు రమణయ్య , మాజీ అధ్యక్షులు సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ బిసి ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

క్రికెట్ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులతో పీడీ నీలకంఠం

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చైర్మన్ శారద ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్న నలుగురు విద్యార్థినిలు మంజుల, రమ్య, ఉమాదేవి, జ్యోతిలు అండర్ -19 క్రికెట్‌కు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో చదువు తున్న విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో రాణిస్తుండడం పాఠశాలకు, ఊరికి మంచి పేరు వస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరింత గొప్పగా రాణించాలని ఆమె సూచిం చారు. ఈ సందర్భంగా పిడి నీలకంఠం ను ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినం దించారు. చదువులోనూ, క్రీడల్లోనూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ సుబ్బరాజు, పిడిలు పద్మ, షరీఫ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వాతావరణ పరిశోధన శాస్త్రవేత్తలతో అధ్యాపకులు, విద్యార్థులు

వాతావరణ పరిశోధన సంస్థను సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - కురబలకోట

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగానికి చెందిన విద్యార్థులు, అధ్యాపకులు తిరుపతిలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన వాతా వరణ పరిశోధన సంస్థను సందర్శించారు. ఇండస్ట్రియల్ విసిట్‌లో భాగంగా ఈ సంస్థను బి.టెక్ మూడవ సంవత్సరం చదువు తున్న విద్యార్థులకు ఈ కార్య క్రమాన్ని ఏర్పాటుచేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఆ సంస్థలో పనిచేసే శాస్త్రవేత్తలను వారికి ఉన్న అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వాతా వరణ పరిశోధనకు వాడే యంత్రాలను, వాటి ఉపయోగాలను విద్యా ర్థులకు వివరించారు. కార్యక్ర మంలో అసోసి యేట్ ప్రొపె సర్ కెవి నగేష్, పూజారి రాజేష్ పాల్గొన్నారు

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి:కదిరి
O.S.NO:388/2022.

Between:
ఆంజనేయులు S/o లేట్ హనుమంతు, బచ్చన్నపల్లి @ బూడిదగడ్డపల్లి గోరంట్ల మండలం. **... Plaintiff**
మరియు
1.రమణ S/o లేట్ శ్రీనివాసులు R/at మోతి నగర్, మదనపల్లి టౌన్ మరియు మండలం.
2.రమాదేవి d/o లేట్ శ్రీనివాసులు R/at మోతి నగర్, మదనపల్లి టౌన్ మరియు మండలం.
3.గణేష్ S/o లేట్ శ్రీరాములు R/at మోతి నగర్, మదనపల్లి టౌన్ మరియు మండలం.
5.వెంకటరమణమ్మ లేట్ ఆంజనేయులు, R/at door No:3-169-30-03-12, రామారావు వీధి, మదనపల్లి టౌన్ మరియు మండలం.
6.రమాదేవి d/o లేట్ ఆంజనేయులు, R/at door No:3-169-30-03-12, రామారావు వీధి, మదనపల్లి టౌన్ మరియు మండలం.
7.పద్మావతి d/o లేట్ ఆంజనేయులు, R/at door No:3-169-30-03-12, రామారావు వీధి, మదనపల్లి టౌన్ మరియు మండలం.
8.నాగరాజు S/o లేట్ ఆంజనేయులు, R/at door No:3-169-30-03-12, రామారావు వీధి, మదనపల్లి టౌన్ మరియు మండలం.
10.గురుమూర్తి S/o సంజీవప్ప R/at అప్పారావు తోట, Near ౦అవంతి టాకీస్, మదనపల్లి టౌన్ మరియు మండలం. **... Defendants**

పై దావాలోని1,2,3,5,6,7,8,10వ ప్రతివాదులకి దావా సమన్లు

పై దావాలో వాది ఆంజనేయులు S/o లేట్ హనుమంతు, R/at బచ్చన్నపల్లి @ బూడిదగడ్డపల్లి గోరంట్ల మండలం. ప్రతివాదులు అయిన మీ పైన భాగపరిష్కారపు దావా పై కోర్టులో వేసియున్నారు.పై దావాను ఘనమైన కోర్టు వారు 21-12-2022వ తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున . కావున మీరు 21-12-2022వ తేదీన ఉదయం 10:30 గంటలకి స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపనులు ఉన్న యెడల తెలుపుకొనవచెను. లేనిచో ఘనమైన కోర్టు వారు పై దావాను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది: 22/12/2022
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్,
వాదితరుపు వకీలు, కదిరి

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PILER
O.S.No. 60 OF 2022

BETWEEN:
Sri Routhu Jayamma. **...Plaintiff/s**
AND
Smt Gukanti Anuradha, and 3 others. **...Defendant/s**

NOTICE TO DEFENDANTS 1 TO 5

1. Gukanti Anuradha Wife of Late Lakshmi sekhar, aged about 45 years, residing at Bestapalli, Hamlet of Gudarevupalli Post, Piler Mandal, Chittoor District.
2. Kum. Gukanti Hema, D/o Late Lakshmisekhar, aged about 10 years
3. Kum. Gukanti Mouni, D/O Late Lakshmisekh arm aged about 8 years
4. Kum. Gukanti Vennela, D/O Late Lakshmi sekhar, aged about 6 years,

Defendants 2 to 4 are Minors, represented by natural guardian, 1st defendant, residingat Besthapalli, hamlet of Gudarevupalli, Piler Mandal, Chittoor District.

Sir/Madam,

Please take notice that the above suit filed by the plaintiff against you on the file of the Honourable junior civil judge, Piler I stands posted to 23-12-2022 for your appearance.

Hence you are hereby notice to attend before the Honourable Junior Civil Judge,Piler on 23-12-2022 at about 10.30 a.m either in person or through counsel. Other wisethe matter will be decided in accordance with law.

VALLEPU CHINNA REDDEPPA, B.A.B.L.,
SMT M. HYMAVATHI, B.A.B.L.,
Advocates,
PILER. Cell No. 9440540769

మహోన్నత వ్యక్తి అంబేద్కర్ : ఎస్పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు కొనియాడారు. మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అంబేద్కర్ సామాన్య కుటుంబంలో పుట్టి స్వయంకృషితో మహోన్నత వ్యక్తిగా, రాజ్యాంగ నిర్మాతగా భారతరత్న అందుకున్న వ్యక్తని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ఖ్యాతిని నిలబెట్టిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి డాక్టర్ వి.వి.రాజ్ కమల్, డిఎస్పి శ్రీధర్, ఎఆర్ డిఎస్పి కృష్ణమోహన్, ఎస్బిఐ సిఐ సత్యనారాయణ, డిసిఆర్బి సిఐ రాజేంద్రప్రసాద్, ఆర్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** బి.ఆర్.అంబేద్కర్ 66 వర్ధంతిని సందర్భంగా పట్టణంలోని జ్యోతి చౌక్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, ఎంఇఒ రెడ్డి శేఖర్, బాస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ పాల్గొని మాట్లాడారు. వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత దేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత బి.ఆర్ అంబేద్కర్ కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో నవీన్, పలక వెంకటేష్, సింగన్న, సంతు సబ్జీ, నక్కా మహేష్, భవాని వెంకటేష్, వికాస్ వెంకటేష్ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** అంబేద్కర్ ఆశయాలు భారతీయులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని దళిత సంఘాల నాయకులు ఎర్రయ్య, సుధాకర, బాస్ అధ్యక్షులు చంద్రయ్యలు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సుధాకర, ఎర్రయ్య, దామోదర్, శ్రీరాములు, ముబారక్, మౌలా పాల్గొన్నారు. **కలకడ :** మండల కేంద్రమైన కలకడ బస్టాండ్ ఆవరణలో బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, మాల మహానాడు ఐక్యవేదిక మండల అధ్యక్షులు రెడ్డి కిరణ్, నాగసుబ్బయ్య, రాజన్న, గురవయ్య, చంద్రశేఖర, పాల్గొన్నారు. **రామసముద్రం :** మాలమహానాడు మండల అధ్యక్షులు అంబరీష్ ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, ఎంపిడిఒ సురేష్ బాబు, తహశీల్దార్ విశ్వేశ్వర శాస్త్రి, ఎస్ఐ రవీంద్ర బాబు, ఎంఇఒ హేమలత , వాల్మీకి సంఘం అధ్యక్షులు దొడ్డిపల్లి ఆనంద్, భాస్కర పాల్గొన్నారు. **కలికిరి** కలికిరి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లోని అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షుడు అగస్త్యేశ్వర శ్రీనివాస వర్మ, జనార్దన్ గౌడ్, అశోక్ కుమార్, ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ మండల ప్రెసిడెంట్ జయరాం, టి.వి.రమణ, నాయకులు రాజ, ముస్తఫా హజరత్, జాఫర్ ,శ్రీనివాసులు, గణేష్, హరినాథ్, రాంబాబు, రెడ్డి ప్రసాద్, శ్రీనివాసులు, గోపి, వేణుగోపాల్, రెడ్డిప్రసాద్, రాజకుమార్, అస్లాం,ఆటో నాగరాజ, మోహన్, మల్లికార్జున, ఎస్టి కాలనీ శీన, రాంబాబు, సిద్దయ్య, ధనంజయ పాల్గొన్నారు. **రాయచోటి:** బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాలు తహశీల్దార్ కార్యాలయం సముదాయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రామాంజనేయులు, బాణాస నాయకులు తాతయ్య, వడ్డెర విద్యావంతుల వేదిక మారుతి శంకర్, చల్లా రెడ్డయ్య, బివిరమణ, శ్రీరాములు, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు యుగంధర్, నాగార్జున, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మావులూరి విశ్వనాథ్ పాల్గొన్నారు. **వైసిపి ఆధ్వర్యంలో:** పట్టణంలోని వైసిపి

అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎస్పి హర్షవర్ధన్ రాజు

కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 66 వ వర్ధంతినిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, హబీబుల్లా ఖాన్, జిల్లా దిన్నెపాడు రవిరాజు, కొలిమి ఛాన్ బాష, ఫయాజ్ అహమ్మద్,జాకీర్, గౌస్ ఖాన్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,రియాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాష, జానం రవీంద్ర యాదవ్,నవరంగ్ నిస్సార్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, అయ్యన్న, కో-ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ, జావీద్ పాల్గొన్నారు. **నందలూరు :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మండలం సమత సైనిక్ దళ్ కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నందలూరు గ్రామ టిడిపి నాయకులు మోడపోతుల రాము, సిపిఐ జిల్లా నాయకులు పి.మహేష్, దేవర, క్రికెట్ క్రీడాకారుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి, గోదా జంపయ్య ,కోశాధికారి కిరణ్, కార్యదర్శులు ప్రవీణ్ ,దుర్గాప్రసాద్, శ్రీకాంత్ ,ప్రవీణ్ ,స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ స్కూట్ మాస్టర్ వేపగుంట సామ్రాజ్ , సురేష్, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** అమ్మ చెరువు మిట్ట నందుగల జాతీయ అంబేద్కర్ సేవా సంఘం జేఎఎస్ఎస్ కార్యాలయము నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వర్ధంతి కార్యక్రమం రాయలసీమ వైస్ ప్రెసిడెంట్ దారా జయభారత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో జాతీయ అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు ఎస్ ఆర్ చంద్ర, ఐటియుసి నాయకులు కృష్ణమూర్తి , జిల్లా బీసీ అధ్యక్షురాలు శ్రావణి కస్తూరి దివ్య వెంకటరమణ పుంగనూరు మండలం కు చెందిన భార్గవ్ అంబేద్కర్ సేవా సంఘం నాయకులు, అమ్మ చెరువు మిట్ట గ్రామస్తులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం స్థానిక పోర్డ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఫోర్డ్ ప్రతినిధి నరసింహులు హెచ్ఎం మొగళిఈశ్వరయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి నివాళు లర్పించారు. బడుగు బలహీన వర్గాల లైన వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన ఆదర్శప్రాయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత చదువుల తో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అదేవిధంగా హరిత సెంటర్లో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటప్ప, మల్లికార్జున, నాగ మల్లయ్య, గోపిదిన్నె, మల్లికార్జున ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో పూజలు చేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

వ్యాక్సినేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కలకడ

వ్యాక్సినేషన్ వంద శాతం తప్పనిసరిగా పూర్తి చేయాలని ఎర్రకోటపల్లి వైద్యాధికారి జోహార్ బాబు సిబ్బందిని ఆదేశించారు. మంగళ వారం మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 2020 నుండి 2022 వరకు మిగిలిపోయిన మొదటి, రెండవ ఎంఆర్ వ్యాక్సిన్లు పూర్తి చేసి వందశాతం సాధించాలని సూచిం చారు. బుధ, శని వారంలో జరిగే రెగ్యులర్ వ్యాక్సిన్ ఉదయం 8 గంటల లోపు, మధ్యాహ్నం రెండు తర్వాత తీసు కొచ్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వాలని, రెగ్యులర్ వ్యాక్సిన్ లో ఎక్కడైనా రిఫ్యూజ్ ఉంటే తెలియజేయాలని ఆర్‌సిహెచ్ అన్మోల్‌లో పర్సంటేజీ తక్కువ ఉన్నవాళ్లు నూరు శాతం సాధించాలని చెప్పారు. కార్యక్ర మంలో ఎంపిహెచ్ఇఒ జయ రామయ్య, పిహెచ్ఎన్ సుబ్బరత్నమ్మ, స్టాఫ్‌నర్స్ భారతమ్మ, సూపర్వైజర్ ముజీబ్ భాష, ల్యాబ్‌టెక్నీషియన్ జమీల్‌భాష, గణాంకఅధికారి షేక్ ఇస్మాయిల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు కార్డులను రెన్యువల్స్ చేసుకోవాలి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో 2009 సంవత్సరం నుండి నమోదు చేసుకుని, గుర్తింపు కార్డులు పొందిన కార్పెంటర్స్ కార్మికు లందరూ ఐదు సంవ త్సరాల రెన్యువల్ రుసు ము చెల్లించి తమ కార్డు లను రెన్యువల్ చేసుకో వాలని కార్పెంటర్స్ యూనియన్ ఏరియా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు కె.బాలకృష్ణ, సలీం బాషాలు తెలిపారు. కార్య క్రమంలో యూనియన్ నాయకులు తంబయ్య శెట్టి, గఫూర్ కుమార్, బాబా జాన్, శ్రీనివాసులు, మస్తాన్‌ఖాన్, కార్వింగ్ ప్రసాద్, ఖలీల్, కుమార్ రెడ్డి, నాగరాజు, నాగిరెడ్డి, కరీం, బావాజాన్, గంగాధర, పి.హుస్సేన్ పాల్గొన్నారు

బిసి సభకు బయలుదేరిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి -నిమ్మనపల్లి

మండలం నుండి విజయవాడలో నిర్వహించే సిఎం బిసి మహాసభకు సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, బిసి సంఘాల సభ్యులు భారీగా జన సమీకరణ చేసి తరలి వెళ్లినట్లు ఎంపిపి నరసింహులు, మండల ఇన్చార్జ్ రమణారెడ్డి పేర్కొన్నారు. బ్యాక్ వర్డ్ క్లాస్ అని చెప్పుకొనే బిసిలను బ్యాక్ బోన్ అని చెప్పుకునే స్థాయికి వైసిపి ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. మరిన్ని పథకాలతో, ఆర్థిక చేయూతతో బీసీలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్ రెడ్డి, ఆర్బికే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, నాయకులు నరేంద్ర రెడ్డి, చంద్రమోహన్,నవీన్, గంగాధర, శంకర, రవి, కొండగాళ్ల రమణ, రాజ గోపాల్, ఎంపిటిసి వెంకటరమణ, సర్పంచ్ చెంద్రా యుడు, సుబ్రమణ్యం, మహాదేవ రెడ్డి, ఉషారాణి పాల్గొన్నారు.

ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - బి.కొత్తకోట

పట్టణంలోని స్థానిక భవిత కేంద్రంలో మంగళ వారం దివ్యాంగులైన ఇద్దరికి వినికిడి యంత్రాలను, నలుగు రికి వీల్ చైర్స్‌ను జెడ్‌పిటిసి రామచంద్ర యాదవ్ చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని కొని యాడారు. వారికోసం ప్రవేశపెట్టిన పథకాలు,సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు కల్పిస్తున్న పెన్షన్,వివిధ పరికరాలు, ధ్రువపత్రాలను తప్పక తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ రెడ్డిశేఖర్, ఎపిఎం క్లస్టర్,అంజాద్ అలీఖాన్, స్థానిక పాఠశాలల హెచ్ఎంలు, ఐఇఆర్‌టి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

ప్రజాశక్తి- లక్కిరెడ్డిపల్లి

మామిడిరైతులు పూత దశలోనే మెలుకవులు పాటిస్తే మంచి దిగు బడులు పొందవచ్చని ఉద్యానవన శాకాధికారి నాగమణి పేర్కొన్నారు. మంగళవారం మద్దిరేవుల , కుర్నూతల గ్రామాలలో మామిడి రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగమణి మాట్లాడుతూ మామిడిపూత , పిందే సమయంలో చేపట్టే సస్యరక్షణ చర్యల పై రైతులకు అవగాహన కల్పించారు. మామిడిలో పూత మొగ్గ దశలో తేన మంచు పురుగు, మసి తెగులు, పక్షి కన్ను తెగులు, బూడి దతెగులు ఆశించే అవకాశం ఉందని వీటి నివారణకు లామిడ సైహలోత్రిన్ 1 మి లీ. ఒకలీటర్ నీటికి నీటిలో కరిగే సల్ఫర్ 2 గ్రా. లీటర్ నీటికి పిచికారి చేయాలని సూచిం చారు. కార్యక్రమానికి రైతుభరోసా కేంద్ర సహాయకులు లావణ్య, కీర్తి, రైతులు పాల్గొన్నారు

వైసిపి అక్రమ పాలనకు బుద్ధిచెబుదాం

ప్రజాశక్తి- లక్కిరెడ్డిపల్లి

వైసిపి అక్రమ పరిపాలనకు బుద్ధి చెప్పాలని రాయచోటి నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు బడుగు వాసుదేవుడు పేర్కొన్నారు. మంగ ళవారం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి రమేష్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కస్తూరి రాజు గారిపల్లిలో ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే 2024 ఎన్నికల్లో వైసిపి అక్రమ పాలన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- కలికిరి :

ఆర్‌బికె సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవ సాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ రైతులకు సూచించారు. మంగ ళవారం మండలంలో చీకటిపల్లి అద్దవారిపల్లి, పారపట్ల గ్రామాల్లోని ఆర్‌బికె కేంద్రాలను తనిఖీ చేశారు. ఆర్‌బికె కేంద్రాల నిర్వహణ, పనితీరు, ఈ పంట భౌతిక రసీదులు పంపిణీ , ఎరువుల నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయఅధికారిణి మమతారెడ్డి రైతులు పాల్గొన్నారు.

బిసిలకు న్యాయం ఎక్కడుంది?

ప్రజాశక్తి - రామసముద్రం

ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలో కాప్పల్లి పంచాయతీలో పలు గ్రామాలలో టిడిపి ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల పైన దాడులు చేస్తూ బిసిగర్జన జరపడం వైసిపికే చెల్లిందని ఎద్దేవా చేశారు. రామచంద్ర యాదవ్ మీద జరిగిన దాడిని ఏవిధంగా సమర్తిస్తారని ప్రశ్నించారు. బిసిలకు అన్యాయం చేసి గర్జనలు చేస్తే లాభం లేదని విమర్శిం చారు. కార్యక్రమంలో విజయ్‌గౌడు, నారాయణరెడ్డి ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి శివశంకర్, రమణ, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

వైసిపికి రోజులు దగ్గరపడ్డాయి

ప్రజాశక్తి- కలకడ

రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోయే రోజుల దగ్గర పడ్డాయన నియోజకవర్గ మైనారిటి ఉపాధ్యక్షులు యల్లమంద జిలాని భాష పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని రాజు నగర్ కాలనీలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా నిత్యవసర సరుకులధరలు విపరీతంగా పెంచి పెనుభారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు కరీముల్లా భాష,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసిలకు సముచిత స్థానం

ప్రజాశక్తి-చిన్నమండెం

తెలుగుదేశం పార్టీలోనే బిసిలకు సముచిత స్థానం ఉంటుందని టిడిపి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి పేర్కొన్నారు. బిసిలకు జరుగుతున్న అన్యాయాలను , దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ టిడిపి నాయకులు మంగళవారం తహశీల్దార్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిలకు వైసిపి ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకు మాత్రం బిసి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించ లేదని అన్నారు. నలభై ఏళ్ల టిడిపి చరిత్రలో దేవేందర్ గౌడ్, ఎర్రన్నాయుడు, కె.ఇ.కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, తలసాని శ్రీనివాస్ యాదవ్ వంటి ఎంతోమంది బలమైన బిసి నాయకులను తయారు చేసిందని అన్నారు. బిసిల పక్షపాతి టిడిపి మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో దేవగుడిపల్లి మాజీ సర్పంచ్ మల్లికార్జున రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బాసిత్ ఖాన్ ,రైతు సంఘం అధ్యక్షుడు దేవగోపాల నాయుడు, చిన్నమండెం మండల ఉపాధ్యక్షుడు షహబుద్దీన్ ఖాన్ , చిన్నమండెం గ్రామ అధ్యక్షుడు సిరాజ్ అలీఖాన్ , చిన్నమండెం మండల కార్యదర్శి నాగభూషణం, మండలతెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్ ఖాన్, రమణయ్య ,శివయ్య, శివ, చిన్న, కృష్ణారెడ్డి, తాజుద్దీన్ ,ఆవుల రామయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె లయన్స్ క్లబ్ అభయ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మంగళవారం స్థానిక మల్లికార్జున సర్కిల్‌లో అధ్యక్షులు జయదేవ్ రెడ్డి, సెక్రటరీ సుబ్బారెడ్డి, కోశాధికారి కరుణాకర్ రెడ్డి, సర్వీసెస్ చైర్మన్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి మంగళవారం ఉచిత డయాబెటిక్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పెంచుతున్నామని స్పష్టం చేశారు. గ్రామీణ, పేద, సామాన్య ప్రజలు డయాబెటిక్ సమస్యపై అవగాహన రాహిత్యం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. దీనిని అరికట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ రాజారెడ్డి, రాజ్ భవన్ రాజా, కీర్తిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ శుద్ధమైన నీరు

ప్రజాశక్తి -నిమ్మనపల్లి

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ప్రతి ఇంటికి పరిశుద్ధమైన నీరు అందించాలని ఎంపిడిఒ లీలా మాధవి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కో-ఆర్డినేటర్ రాధ తెలిపారు. మంగళవారం రెడ్డివారిపల్లి పంచాయతీ సచివాలయంలో జల జీవన మిషన్ నిధుల వినియోగంపై సర్పంచ్ ఎన్. రెడ్డమ్మ, నరేంద్ర రెడ్డి అధ్యక్షతన అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జల జీవన మిషన్ ద్వారా పరిశుద్ధమైన త్రాగునీటిని ప్రతి ఇంటికి అందించాలన్న లక్ష్యంతో చేపట్టవలసిన పనులను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. త్రాగునీటి బోరు మోటార్లు ఏర్పాటు చేయటం, పైపులైన్లను ఏర్పాటు చేయటం, నీటి కొళాయిలను ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలను వెంటనే గుర్తించాలని చెప్పారు. గుర్తించిన పనులను జల జీవన మిషన్ ద్వారా పంచాయతీలో చేపట్టాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక ఆహ్వానితులు నరేంద్ర రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ హరినాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మారప్ప, ఎర్ర మల్లయ్య నాయుడు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రీసర్వే పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి -కలకడ

భూరీసర్వే పనులను వేగవంతం చేయాలని సర్వే అండ్ ల్యాండ్స్‌రికార్డ్స్ ఎడి పి.వి.జయరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దేవులపల్లి పంచాయతీలో జరుగు తున్న భూరిసర్వే పనులను ఆయన పరిశీ లించారు. పంచాయతీలో ఉన్న భూములకు సంబంధించి సర్వేలు ఎలా జరుగు తున్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. భూ సర్వేలు చేస్తున్న తీరుపై సచి వాలయం సిబ్బంది, మండల సిబ్బంది సక్రమంగా పనులు చేస్తున్నారా లేదా అని ఆరాతీశారు.ఎడి నేరుగా పంట పొలాలకు వెళ్లి పరిశీలించి సర్వే జరుగుతున్న తీరును చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిఐఒఎస్ మునుస్వామి, మండల సర్వేయర్ పార్వతి, సచివాలయం సర్వేర్లు, రైతులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు భోజన సదుపాయం

రాజంపేట అర్బన్ : మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంతులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రిమ్స్ వైద్యులచే మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఏడు మండలాలకు సంబంధించిన పిల్లలు, వారి తల్లిదండ్రులు కు లయన్స్ క్లబ్ కార్యదర్శి దండే రవికుమార్ సహకారంతో ఉచిత భోజన వసతిని కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రతి ఒక్కరూ మానవతా హృదయంతో ఏదో ఒక విధంగా సహాయ, సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రఘునాధ రాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై.సుబ్రహ్మణ్యం రాజు, రీజన్ చైర్మన్ షేక్ అబ్దుల్లా, కోశాధికారి నరసింహరాజు, లయన్స్ క్లబ్ నాయకులు టి.లక్ష్మీనారాయణ, ప్రభుత్వ వైద్యులు మాధవరెడ్డి, వారి సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ కృషితో పింఛను

రైల్వేకోడూరు : ఎంఆర్‌పిఎస్ కృషితోనే దివ్యాంగులకు మూడువేల రూపాయల పింఛను వస్తోందని ఎంఆర్‌పిఎస్ నాయకులు వెంబటి రాధకృష్ణమాదిగ పేర్కొన్నారు. మంగళవారం ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో మండల వికలాంగుల అధ్యక్షులు ధనుంజయ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దివ్యాంగులకు మూడు వేలరూ పాయలు సరిపోదని, ఆరువేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పింఛను పెంచేవరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

మహాసభలను విజయవంతం చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

రాయచోటి టౌన్: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) 17వ అఖిల భారత మహా సభలు డిసెంబర్ 13 నుంచి 16 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూని వర్సిటీలో నిర్వహించే మహాసభలు జయప్రదం చేయాలని మంగళవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ అఖిల భారత మహాసభలు 29 రాష్ట్రాలు, సెంట్రల్ యూనివర్సిటీ నుండి 1500 మంది ప్రతినిధులు వివిధ రంగాలకు చెందిన అతిథులు పలు దేశాల నుంచి విద్యార్థి నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పకృద్దీన్, మనోజ్ , రెడ్డిప్రసాద్, రాజు, పవన్, పాల్గొన్నారు.

క్రైం కార్నర్

బొలెరో వాహనం బోల్తా

ఏడుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రమాదంలో గాయపడిన మహిళ

బొలెరో వాహనం బోల్తా పడి ఏడుగురికి తీవ్ర గాయాలైన సంఘటన గుర్రంకొండ మండలంలో చోటు చేసుకుంది. భాదితుల కథనం మేరకు వివరాలు. కడప జిల్లా దువ్వూరుకు చెందిన ఓకుటుంబం మంగళవారం దువ్వూరు నుంచి కడపకు వివాహానికి హాజరయ్యారు. అక్కడి నుండి బొలెరో వాహనంలో బెంగళూరుకు వెళుతుండగా మార్గ మధ్యంలోని గుర్రంకొండ దగ్గర వాహనం అదుపుతప్పి బోల్తా పడిడింది. ఈ ప్రమాదంలో ఏడు మంది తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు గాయ పడిన వారిని రెండు 108 వాహనాల్లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరుకు రెఫర్ చేశారు. ఘటనపై పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి- కలికిరి

ఏడుగురు పేకాట రాయుళ్ళను అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ మధుసూదనాచారి తెలిపారు. పోలీసులు కథనం మేరకు ఇంద్రమ్మ కాలనీ సమీపంలో ఉన్న ఆకులు గుట్ట మీద పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో వారిపై దాడి చేసి ఏడు మందిని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 52 పేక ముక్కలు, 10640 రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మనోహర, పిసి అమర్నాథ్, హెూంగార్డ్ రఫీ, నిజాములు పాల్గొన్నారు.

www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 7 డిసెంబర్ 2022
5
వైఎస్ఆర్

పునరావాస గ్రామాలను తరలించండి : జెసి

ప్రజాశక్తి - ఓబులవారిపల్లి

మండల పరిధిలో మంగంపేట గనుల ప్రాంతంలో డేంజర్ జోన్‌లో ఉన్న మూడు గ్రామాలను వెంటనే ఖాళీ చేయాలని తహశీల్దార్, ఎపిఎండిసి అధికారులకు జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. మంగళవారం పునరావాసం కల్పించిన స్థలాన్ని జెసి పరిశీలించారు. గ్రామ ప్రజలకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పునరావాసం ప్రాంతంలో గ్రామాలు ప్రజలు వుండే విధంగా స్థలం ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. గ్రామ పెద్దలు జాయింట్ కలెక్టర్‌కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సమస్యల పరిష్కారం చెల్లించే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోదండరామిరెడ్డి, తహశీల్దార్ పీరమున్ని, ఎపిఎండిసి అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

గృహ నిర్మాణ పనులను లక్ష్యం మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వి. విజయ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిఆర్‌ఓ గంగాధర్ గౌడ్, శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పీడి కృష్ణయ్య లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివి, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి నిర్మాణ పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తి అవగాహనతో లక్ష్యాలను ఆధిగమించాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో వారి లాగిన్ అయ్యేలాగా రోజూ సమీక్ష చేయాలన్నారు. జగనన్న కాలనీలో డ్రెయినేజ్ వ్యవస్థ పై క్షేత్ర స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని నివేదికను పంపాలన్నారు. వై ఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద బుధవారం పెండ్లిమర్రి జగనన్న భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ భూ హక్కు పత్రాల పంపిణీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, హౌసింగ్ , అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

భూ కబ్జాను నివారించాలని ధర్నా

అడ్డుకున్న పోలీసులు
ససేమిరా అన్న ఆందోళనకారులు

ప్రజాశక్తి-కాశినాయన

ధర్నా చేస్తున్న ఆకుల నారాయణపల్లె దళితులు

భూ కబ్జాను నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తహశీల్దార్ పోలీసులను పిలిపించి ధర్నా చేస్తున్న వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈనేపథ్యంలో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎట్టకేలకు వారు ససేమిరా అనడంతో పోలీసుల ప్రయత్నం విఫలమైంది. వివరాలు.. మండలంలోని కత్తెరగండ్ల రెవెన్యూ పొలంలోని 2227 సర్వే నంబర్‌లో ఆకుల నారాయణపల్లె దళితులు మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ ఆధ్వర్యంలో తహ శీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ రామచంద్రుడు పోలీసులను పిలిపించి ధర్నా చేస్తున్న వారిని బెదిరించడం ప్రారంభించారు. వెంటనే ధర్నాను విరమించాలని పోలీసులు చెప్పడంతో ఆందోళన కారులు ససేమిరా అన్నారు. దీంతో ధర్నాను కొనసా గించారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ భూ కబ్జా దారులకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయమా అన్నారు. దళితులు సాగు చేసు కుంటున్న భూమిని ప్రస్తుత తహశీల్దార్, వీఆర్‌ఒలు అడ్డుకోవడం విడ్డూరమన్నారు. ఎంఎల్‌సి బంధువులు నాయునపల్లె పొలంలోని 217 సర్వే నంబర్‌లో వందల ఎకరాలు కబ్జా చేసి స్వాధీనం చేసుకోగా గతంలో పనిచేసిన తహశీల్దార్ ఆ భూమినంతా వారికి కట్టబెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. దళితులు ఎక్కడైనా ఎకరా భూమి సాగు చేసుకుంటే వారిపై దాడులు చేసి అవసరమైతే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడం దారుణమని వాపోయారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పోలయ్య మాట్లాడుతూ పేదలను అధి కారులు బెదిరించడం అన్యాయమన్నారు. మండ లంలోని సావిశెట్టిపల్లె, ఆత్మీయ గుండ్ల రెవెన్యూ పొలాల్లో నాయబ్ రసూల్ అనే వీఆర్‌ఒ భూ కబ్జాదారులకు ధారాదత్తం చేస్తుంటే తహ శీల్దార్ చోద్యం చూడడం శోచనీయమని తెలిపారు. రాత్రికి రాత్రి కబ్జాదారులు జెసిబిలతో చదును చేస్తుంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. వెంటనే జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి మండలంలో జరుగుతున్న భూ కబ్జాలపై దృష్టి సారించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ రామచంద్రుడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమలో వ్యవసాయ కర్మ సంఘం మండల కమిటీ, ఆకుల గ్రామ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

పోలీసులతో వాదిస్తున్న మహిళలు

హోమ్‌గార్డుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

పోలీసులతో స మానంగా విధులు నిర్వర్తి స్తూ అందరి మన్ననలు చూరగొంటున్న హోమ్ గార్డుల సేవలు అభినంద నీయమని ఎస్‌పి అన్బు రాజన్ పేర్కొన్నారు. మంగళ వారం పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన హోమ్ గార్డుల వ్యవ స్థాపక దినోత్సవం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వంద నాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ 1949లో చైనాతో మన దేశం యుద్ధం చేసే సమయంలో మొట్టమొదటి సారిగా హోమ్‌గార్డులను తెరపైకి తెచ్చా రని తెలిపారు. వ్యవస్థాపక దినోత్సవం ద్వారా హోమ్‌గార్డుల ప్రాధాన్యతను, పోలీసు శాఖకు వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాదీ 'హోమ్‌గార్డ్ రైజింగ్‌డే' నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోందన్నారు. పోలీ సులకు, ప్రజలకు మధ్య వారధిలా విధులు నిర్వహిస్తున్నారన్నారు. విధుల్లో అంకిత భావంతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీ యమన్నారు. పోలీసు శాఖతో పాటు అగ్నిమాపక, ఆర్‌టిఒ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జైళ్ల శాఖ, టిటిడి విజిలెన్స్ తదితర వాటిలో కీలక విధులు నిర్వర్తిస్తూ ఆయా శాఖలకు వెన్నెముకగా నిలిచారని చెప్పారు. హోమ్‌గార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది కాలంలో ఇద్దరు హోమ్ గార్డులు మరణించడం బాధాకరమని, వారి కుటుంబ సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రానున్న పోలీస్ రిక్రూట్ మెంట్‌లో హోమ్‌గార్డులకు కానిస్టేబుళ్ల ఎంపికలో ప్రత్యేకంగా రిజర్వేషన్ అమలు చేస్తున్నారని చెప్పారు. అదనపు ఎస్‌పి (అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్ మాట్లా డుతూ పోలీసు శాఖలో హోమ్ గార్డుల సేవలు అమూల్యమైనవన్నారు. అనంతరం విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరచిన హెూమ్ గార్డులకు బహు మతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎఆర్‌డిఎస్‌పి రమణ య్య, ఆర్‌ఐలు శ్రీనివాసులు, మహబూబ్ బాషా, జార్జ్, వీరేష్, సోమశేఖర్ నాయక్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రాజా ప్రభాకర్, ఆర్‌ఎస్‌ఐలు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, హోమ్ గార్డులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

11న వ్యాసరచన పోటీలు

కడప : అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో ఈనెల 11న వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కో-ఆర్డినేటర్ కె. చెన్నకేశవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభించి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - నా జీవితం' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ప్రస్తుతం చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. వ్యాసరచన పోటీలు తెలుగు, ఇంగ్లీషు భాషల లో నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు 8639765669లో సంప్రదించాలన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో రక్త నిర్ధారణ పరీక్షలు

రక్తనిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్యులు

కడప : ఆర్‌ఆర్‌సి జంతు శాస్త్రశాఖ, ఎన్‌ఎస్‌ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ట్స్ కళాశాలలో రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో ప్రిన్సిపల్ జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ రక్త వర్గాలలో ప్రాముఖ్యతను వివరించారు. రక్త గ్రూపులను తెలుసుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరమున్న వారికి రక్తదానం చేయొచ్చని తెలిపారు. యువత రక్త దానానికి ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర శాఖ విభాగాధిపతి డా.పి రవి శేఖర్, ఆర్‌ఆర్‌సి కన్వీనర్ అయ్యావారి రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వై. సావిత్రి, ఏ. నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

కడప : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శ్రీ సిటీ లోని ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ ఎన్‌ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి డి. నాగార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 6300125455, 9063623706, 99212867909లలో సంప్రదించాలన్నారు.

'సీమ' మాండలికానికి జీవం పోసిన కథకుడు శశిశ్రీ

కడప అర్బన్ : రాయలసీమ యాసలో కథలు రాసి సీమ మాండలికానికి జీవం పోసిన కథకుడు శశిశ్రీ అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలోని బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం ప్రముఖ సాహితీవేత్త శశిశ్రీ 65వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శశిశ్రీ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, పాఠకులు రమేష్, రాజేష్‌బాబు, మధుసూదన్ రెడ్డి, జయదేవ్, అనిల్‌కుమార్, సాయిరామ్, శివమణి, కుమార్ రావు పాల్గొన్నారు.

విజేతలకు విసి ప్రశంసలు

కడప అర్బన్: యోగి వేమన విశ్వవిద్యాలయం స్టూడెంట్స్ వెల్ఫేర్ సెల్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1, ఎన్‌ఎస్‌ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో 'హెచ్‌ఐవి లక్షణాలు, నివారణ చర్యలు' అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ప్రతి పోటీలోనూ భాగస్వామ్యం కావడం ద్వారా జ్ఞానం పెరుగుతుందన్నారు. పోటీల వివరాలు స్టూడెంట్స్ వెల్ఫేర్ సెల్ డీన్ డాక్టర్ సరిత వివరించారు. కార్యక్రమంలో పీఆర్వో సెల్ సంచాలకులు డాక్టర్ ఎస్వీ సుబ్బారెడ్డి, మనోవిజ్ఞానశాస్త్ర సహ ఆచార్యులు డాక్టర్ లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు భాషా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య మునగల సూర్యకళావతి పేర్కొన్నారు. మంగళవారం వైవీయూ ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 139వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 12 వరకు బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆమె సూర్యకళావతి మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ కృషి వల్లే వేమన తెలుగు నేలలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. వేమన పద్యాలను ఈనాడు పాఠశాల స్థాయిలో విద్యార్థులు చదువుకోగలుగుతున్నారని అన్నారు. సభాధ్యక్షులు, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని కీర్తింపబడిందని, అలాంటి తెలుగుకు గొప్పసేవ చేసిన బ్రౌన్ గురించి పాఠశాల విద్యార్థులకు తెలియజేయడంతోపాటు వారిలో దాగున్న నైపుణ్యాలను వెలికితీసే కార్యక్రమాలను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అనంతరం 6,7,8 తరగతుల విద్యార్థులకు 'పద్యపఠన' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథి, వాణిజ్య విభాగం అధ్యాపకులు ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి, మరో విశిష్ట అతిథి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య పూర్వ గవర్నర్ లయన్ కె.చిన్నపరెడ్డి, గౌరవ అతిథి, వైవీయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య కె.గంగయ్య, మరో గౌరవ అతిథి, వైవీయూ అకడమిక్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎ.జి.దాము పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండారాలు

చెన్నూరు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండరాలని, విద్యార్థుల నైతిక విలువలు పెంపొందించుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎ.పద్మనాభం అన్నారు, మంగళవారం 'సేవ్ ది చిల్డ్రన్ సంస్థ' జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లైబ్రరీకి కొన్ని పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ పద్మనాభం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రంథాలయాలు మానవ మనుగడకు, విజ్ఞానానికి ఎంతో దోహదపడతాయని తెలియ చేశారు. పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేసి ' సేవ్ చిల్డ్రన్ సంస్థ' వారిని అభినందించారు. కార్యక్రమంలో పౌండేషన్ సిబ్బంది శిరీష, బి జయలక్ష్మి, సుభాషిని ,వరలక్ష్మి , రంగనాయకులు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ భూములు పంచాలి

పోరుమామిళ్ల టౌన్ : అక్కలరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న నిరుపేద దళితులకు ప్రభుత్వ భూములను పంచి పెట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కె.సత్య మయ్య, కార్యదర్శి ఎన్. వీరయ్య డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను నిరుపేద దళితులు వ్యవసాయం చేసుకోవడం కోసం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, గురయ్యా, ఆరోగ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై హర్షం

చెన్నూరు : ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సూపర్‌వైజర్, సేల్స్‌మెన్ వేతనాలు పెంచడంతో వారు మంగళవారం స్థానిక వీరారెడ్డి రైల్ వద్దనున్న ప్రభుత్వ మద్యం షాపు వద్ద ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్‌వైజర్‌కు వేతనం రూ. 17,500 నుంచి రూ. 21, 500, సేల్స్ మెన్‌కు రూ.15 వేల నుంచి 18.500 పెంచారని చెప్పారు. వేతనాలు పెరగడంతో మద్యం షాపుల్లో పనిచేసే సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సేల్స్ మెన్లు. రామ్‌నాయక్. పాములేటి. జగదీష్. గంగరాజు. గంగాధర్. కిరణ్ పాల్గొన్నారు.

రాయల్ రషీద్‌కు వినికిడి యంత్రం అందజేత

ప్రజాశక్తి - కడప

వినికిడి యంత్రాన్ని పంపిణీ చేస్తున్న డిప్యూటీ సిఎం

కబీర్ అవార్డు గ్రహీత, సీనియర్ ఫ్రీలాన్స్ ఫోటో జర్నలిస్ట్‌గా పేరొందిన రాయల్ రషీద్ సేవలు అభినం దనీయమని ఉప ముఖ్య మంత్రి, ఎస్.బి అంజద్ బాష, నగర మేయర్ సురేష్‌బాబు సంయుక్తంగా ప్రశంసించారు. మంగళవారం నగరంలోని చారిత్రాత్మకమైన పెద్ద దర్గాలో రాయల్ రషీద్ సేవలకు గుర్తుగా వినికిడి కోల్పోయిన ఆయనకు వినికిడి యంత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష అభియాన్ పిఒ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, డిజైబుల్ డిపార్ట్‌మెంట్ ఎడి కృష్ణకిశోర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

తాహిర్‌కు గోల్డెన్ హ్యుమానిటీ జాతీయ అవార్డు

ప్రజాశక్తి - కడప అర్బన్

అవార్డు అందుకుంటున్న తాహిర్

నగరంలోని మారుతి నగర్‌లో ఉన్న జన వికాస్ సేవా సమితి సంస్థకు రాష్ట్ర అధ్యక్షులు తాహీర్ మంగళవారం ముంబాయిలోని ఫైవ్ స్టార్ హోటల్ గోల్డెన్ హ్యుమానిటీ జాతీయ అవార్డు హిందీ సినీ నటీ నటులు చేతుల మీదుగా అందుకున్నారు. ముఖ్య అతిథులుగా జాతీయ రహ దారులు, రవాణా శాఖ జయరామ్ గడ్కారీ, నటీనటులు నిఖిత రవాల్, అరుణ్ బక్షీ, మీనాక్షి దీక్షిత్, సిమ్రాన్ అహూజా, పాయల్ ఘోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాహిర్ మాట్లాడుతూ హోప్ మిర్రర్ ఫౌండేషన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జన వికాస్ ప్రతినిధులు షైక్. అయూబ్, వాలేపు శివ, అలీ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక అమీన్‌పీర్ దర్గా

ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్‌బాషా
ఉరుసు ప్రారంభ సూచికంగా బెలూన్ ఎగురవేత

ప్రజాశక్తి - కడప అర్బన్

మతసామరస్యానికి ప్రతీక అమీన్‌పీర్ దర్గా అని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నకాష్ ప్రాంతంలోని అమీన్‌పీర్ దర్గాలో ఉరుసు మహోత్సవాల ప్రారంభ సూచికంగా ఆయన బెలూన్ ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని ఉత్సవాలను విజయ వంతం చేయాలని కోరారు. జిల్లానుంచేగాక దేశ, విదేశాల నుంచి ఉరుసు ఉత్సవాలకు హాజరవుతారని పేర్కొన్నారు. దర్గా అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు.

బెలూన్ ఎగురవేస్తున్న ఉప ముఖ్యమంత్రి

పెద్దదర్గా అభివృద్ధికి ప్రభుత్వ సాయం

సుప్రసిద్ధ అమీన్‌పీర్ దర్గాలో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం అభినందనీయమని ఉప ముఖ్య మంత్రి ప్రశంసించారు. మంగళవారం కడప అమీన్ పీర్ దర్గా (పెద్దదర్గా) ఉరుసు మహోత్సవాలను పురస్కరించుకుని దర్గాలో అభివృద్ధి పనుకు, మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల చెక్కును ఆయన దర్గా పీఠాధిపతులు హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్‌కు అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ సురేష్ బాబు, జెసి సాయికాంత్ వర్మ, నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్‌బాషా, హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, దర్గా మేనేజర్ ఎస్ఎండీ అలీఖాన్, ముజావర్ అమీర్, ఉరుసు కో-ఆర్డినేటర్ కుతుబుద్దీన్, స్థానిక కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి

గర్జన హాస్యాస్పదం : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని వైసిపి నాయకులు గర్జన నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి విమర్శించారు. మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టును చంద్రబాబు నాయుడు అడ్డుకుంటున్నట్లు చిత్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. హైకోర్టు కర్నూలులో ఏర్పాటు చేయడం లేదని సుప్రీంకోర్టులో ప్రభుత్వ న్యాయవాది చెప్పారని తెలిపారు. రాయలసీమ గర్జనలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కనిపించలేదని చెప్పారు. రాయలసీమపై వైసీపీకి చిత్తశుద్ధి లేదని టిడిపితోనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. వైసీపీ తీరు మారకపోతే వచ్చే ఎన్నికల్లో రాయలసీమలో ఒక సీటు కూడా రాదని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి హరి, సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ జనార్ధన్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌ను బాగు చేయించరూ...!

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

పైప్‌లైన్ పగలడంతో వృథాగా పోతున్న నీరు

అక్కలరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ వాసుదేవపురం ఎస్‌సి కాలనీలో రెండు రోజులుగా ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. నెల రోజుల కిందట కాలనీకి సరఫరా అయ్యే పైప్‌లైన్ 20 మీటర్ల వరకు పగిలి పోయింది. రోడ్డుకు సమీపంలో అడుగు లోపల మాత్రమే తాగునీటి పైపులైను ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రాకపోకలకు పగిలిపో తున్నాయని కాలనీ వాసులు పేర్కొన్నారు. నెల రోజులుగా గ్రామ పరిసరాలలో ఉన్న పొలాల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుం టున్నామని, మోటర్ వేసినప్పుడు పగిలిపోయిన పైపు దగ్గర నుంచి నీరంతా వృథాగా వీధుల్లోకి వస్తున్నాయని చెప్పారు. చుట్టూ గుంతల్లో నిండిపోయి దోమలతో, దుర్గంధం వెదజల్లుతోందని తెలిపారు. పైపులైను పునరుద్ధరించమని ఎంపిడిఒకు విన్నవిస్తే ఆయన ఎఇని ఆదేశించారని తెలిపారు. పైప్‌లైన్ పునురద్దరించాలని ఎఇ సర్పంచ్‌కు చెప్పినట్లు సమాచారం. ఆయన తమ వద్ద నిధులు లేవని, ఎంపిడిఒనే అడగండి అని పేర్కొన్నారని కాలనీ వాసులు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి పైప్‌లైన్‌ను బాగు చేసి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - కడప

గౌరవ వందనం స్వీకరిస్తున్న శాప్ చైర్మన్

చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కడపలోని డిఎస్‌ఎ ఇండోర్ స్టేడియంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా డిఎస్ఎ, స్టెప్ ఆధ్వర్యంలో సీఎం ప్రైజ్ మనీ జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ (సింగల్, డబల్) పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీక రించారు. టోర్నమెంట్లో జోన్ -4 జిల్లాలు అయిన కడప, అనంతపూర్, తిరుపతి, చిత్తూరు, కర్నూలు జిల్లాలకు చెందిన మొత్తం 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ మణికంఠ, డాక్టర్ వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ బాషా మొహిద్దీన్, స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్, డి.ఎస్.ఎ చీఫ్ కోచ్ అమృత్ రాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

డ్రాగా ముగిసిన మ్యాచ్

కడప : ఎసిఎ అండర్- 25 ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో సౌత్ జోన్ జట్టుకు చెందిన కడప జిల్లా క్రీడాకారుడు ధ్రువ కుమార్ రెడ్డి 109 (సెంచరీ) పరుగులు చేశాడు. రెండు రోజులపాటు జరిగిన సౌత్ జోన్ సెంట్రల్ జోన్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్ లో సెంట్రల్ జోన్ 164 పరుగులు చేసింది. రెండు వికెట్ల నష్టానికి 156 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ తో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్ర సౌత్ జోన్ జట్టు 86.4 ఓవర్లలో 353 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని ధ్రువ కుమార్ రెడ్డి అద్భుతంగా బ్యాటింగ్ ప్రదర్శించాడు. సంజయ్ నాయుడు 53 పరుగులు చేశాడు. సెంట్రల్ జోన్ జట్టులోని సందీప్ 3, ఆశిష్ 3, మహిప్ కుమార్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన సెంట్రల్ జోన్ జట్టు ఆట ముగిసిన సమయానికి 39.3 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 146 పరుగులు చేసింది. ఆ జట్టులోని సందీప్ 45, ప్రణీత్ 42 పరుగులు చేశారు. ఆంధ్ర సౌత్ జోన్ జట్టులోని రాజు కుళ్లాయప్ప 2, వినయ్ కుమార్ 2, ఆంజనేయులు 2 వికెట్లు తీసుకున్నారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

తేక్వాండో పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

క్రీడాకారులను సన్మానిస్తున్న డైరెక్టర్

గోవాలోని కొలను గట్టు పట్టణంలో ఈ నెల 2 నుంచి 5వ తేదీల్లో నిర్వహించిన 10వ నేషనల్ యూత్ గేమ్స్ తేక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో నగరానికి చెందిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడాకారులు చక్కటి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. మంగళవారం క్రీడాకారులను ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎం. వివేకానంద రెడ్డి అభినందించారు. క్రీడాకారులను శాలువాలతో సత్కరించారు. లోకేశ్వర్ రెడ్డి, సిద్ధిక్, విష్ణు సాయి చరణ్, తన్విష్ బంగారు పతకం, ధ్రువన్ రజిత పతకం, యశ్వంత్ సాయి కాంశ్య సాధించారు. కార్యక్రమంలో టేక్వాండో శిక్షకులు కె. వెంకటేష్ మాస్టర్ ప్రిన్సిపల్ హరికృష్ణ, డీన్ శివకుమార్, పిఇటి జయ చంద్ర, లక్ష్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఇఒ రవిశంకర్

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎ- 2 పరీక్షలను ఈనెల 2,3 తేదీల్లో నిర్వహించారు. ఇందులో మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మంగళవారం ఎంఇఒ రవిశంకర్ బహుమతులను ప్రదానం చేశారు. లక్ష్మీపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒ విద్యార్థులను అభినందించారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. కమిషనర్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవహర్ మునీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాలూకా అధ్యక్షులుగా ఉల్లి కిరణ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక కార్యాలయంలో రాష్ట్ర మాల మహానాడు ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులుగా ఉల్లి కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు మంత్రి శ్రీను పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేలు ఆదేశాల మేరకు జిల్లా కమిటీని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉల్లి కిరణ్ మాట్లాడుతూ తనపై ఉంచిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గా లకు న్యాయం చేకూర్చేలా కృషి చేస్తానని తెలిపారు. తాలూకా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేలు, జిల్లా అధ్యక్షులు మంత్రి శ్రీనుకు కిరణ్ ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న సామాజిక ఆరోగ్య అధికారి మునిరెడ్డి

మాతా, శిశు మరణాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి -ఖాజీపేట

మాతా, శిశు మరణాలను నివారించేందుకు అందరూ కృషి చేసి, వైద్యశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సామాజిక ఆరోగ్య అధికారి మునిరెడ్డి కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశాన్ని వైద్యాధికారి డాక్టర్ జి.బాలకొండ్రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మునిరెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ తల్లులకు, శిశువులకు వైద్య సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ప్రజలకు మంచి వైద్యం అందేలా చూడాలన్నారు. డాక్టర్ బాలకొండ్రాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్త టిబి, కుష్టు, మలేరియా, అంటువ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, ఆశా నోడల్ పర్సన్ అరుణకుమారి, సూపర్‌వైజర్ కృష్ణప్రియ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట సాయి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ సంధ్యారాణి

విద్యార్థి మృతి బాధాకరం : డైరెక్టర్

ప్రజాశక్తి - వేంపల్లె

హాకీ క్రీడాకారుడైన వెంకట సాయి శంకర్ గుండెపోటుతో మృతి చెందడం ట్రిపుల్ ఐటీకి, వారి తల్లిదండ్రులకు తీరనిలోటని డైరెక్టర్ సంధ్యారాణి విచారం వ్యక్తం చేశారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో మంగళవారం వెంకటసాయి శంకర్ చిత్ర పటానికి డైరెక్టర్ సంధ్యారాణి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో వెంకటసాయి శంకర్ చురుగ్గా ఉండేవాడన్నారు. సాయి ఆకాల మరణం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హాకీ క్రీడాలో సాయి తమ ప్రతిభను చాటేవాడని, అలాంటి విద్యార్థి మన మధ్య లేకపోవడం బాధగా ఉందని ఫిజికల్ డైరెక్టర్ షంషాద్ బేగం పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాయి చిత్ర పటానికి ట్రిపుల్‌ఐటి అధికారులు, విద్యార్థులు, సిబ్బంది నివాళులర్పించి కొద్ది సేపు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఒఎస్‌డి గంగిరెడ్డి, ఎఒ మహబూబ్ జిలాని, డీన్ అకడమిక్ రత్నకుమారి, స్టూడెంట్ వెల్ఫేర్ డిన్ ఇమ్రాన్, రోజర్ బిన్నీ, తిరుపతిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

22, 23న సిఐటియు జిల్లా ప్రథమ మహాసభలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సిఐటియు అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలు ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా కన్వీనర్ ఎ. రామాంజులు పేర్కొన్నారు. మంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ యండపల్లి పి హెచ్‌సి కమిటీ అధ్యక్షురాలు ఎం. రమాదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు వేతనాలు, బడ్జెట్ పెంచాలని కోరారు. జిల్లాలోని 47 పిహెచ్‌సిలలో ఆశావర్కర్ల పై ఎఎన్ఎం, ఎంఎల్‌పిహెచ్ వేధింపులు అధికమయ్యాయని పేర్కొన్నారు. తమ సొంత పనులు చేయకుంటే విధులకు సక్రమంగా రాలేదని, లేనిపోనివి ఉన్నత స్థాయి అధికారులకు పిర్యాదు చేసి మా నసిక వేధింపులకు గురిచేయడం తగదన్నారు. పేస్ అటెండెన్స్, బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని ఒక సచివాలయానికి ఒక ఆశా కేటాయిస్తే రాష్టంలో ఇరవై వేల ఆశాల ఉద్యోగ భద్రత ఏంటని ప్రశ్నించారు. దీని మీద ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని స్థానిక సమస్యలు పరిష్కారానికి అధికారులకు, ఆశాలకు తమ సంఘం తరపున సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేలివ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యంతో పాటు రిటైర్ అయిన, చనిపోయిన ఆశాల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం ఇవ్వాలని చెప్పారు. అనంతరం సిఐటియు జిల్లా మహాసభల కరపత్రాలు ఆశా వర్కర్లతో కలసి విడుదల చేశారు. సిఐటియు మండల కన్వీనర్ యస్. ఫయాజ్, ఆశావర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సునంద, వైస్ ప్రెసి డెంట్ గంగాదేవి, సహాయ కార్యదర్శి రెడ్డిరాణి, కోశాధికారి గీతాంజలి, ప్రసన్న, ఉమాదేవి రామాంజులమ్మ, చంద్రకళ, శ్రీదేవి సరస్వతి, జ్యోతి, పద్మావతి పాల్గొన్నారు.

ఉత్సాహంగా కళా ఉత్సవ్ ప్రారంభం

రాయచోటి : స్థానిక నేతాజీ సర్కిల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం కళా ఉత్సవ్- 2022 పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రాయచోటి ఉప విద్యాశాఖాధికారిని బి.వరలక్ష్మి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ పోటీలలో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలలో చదువుతున్న 9,10,11,12 తరగతుల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..!

తెగిపోయే స్థితిలో విద్యుత్ లైన్లు.. పట్టని అధికారులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

విద్యుత్ లైన్ల కింద కుల వృత్తి చేసుకుంటున్న రజకులు

మండల పరిధిలోని వలసపల్లి గ్రామ పరిధిలో 130 కెవి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. అవి తెగి పోయే స్థితిలో భయాందోళనలను కలిగిస్తున్నాయి. వలసపల్లి నుండి ఎర్రగుంట్లకు పోవు దారిలో వంక వంతెన వద్ద 130 కెవి విద్యుత్ తీగలు తెగి పోతున్నా ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. విద్యుత్ అధికారుల పర్యవేక్షణ లోపమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొం టున్నారు. పలువురు రజకులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ ప్రాంతంలో తమ కుల వృత్తిని చేసుకుంటూ ఉంటారు. వారు తమ పనిలో నిమగ్నమై ఉంటారు. ఆ సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం ఊహిం చలేమని స్థానికులు భయాందోళనకు గురవు తున్నారు. వారి కుటుంబాలకు ఎవరు సమా ధానం చెబుతారంటూ ప్రశ్నిస్తున్నారు. గతంలో వలసపల్లెకు చెందిన వ్యక్తిపై విద్యుత్ తీగలు తెగి పడి సజీవ దహనమైన సంఘటన కూడా చోటు చేసుకుంది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

యువత ఓటు నమోదు చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ సుభాని

ప్రజాశక్తి - చాపాడు

18 ఏళ్లు నిండిన యువత ఓటు నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని తహశీల్దార్ జెఎస్ సుభాని సూచించారు. స్థానిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం ఓటు హక్కు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటు ద్వారా సరైన నాయకుడిని ఎన్ను కోవడంలో యువత ముఖ్యపాత్ర వహించాలన్నారు. ఓటు యువత చేతిలో వజ్రాయుధమని వివరించారు. దేశ భవిష్యత్ నిర్ణయించడంలో ఓటు హక్కు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ 1వ తేదీల్లో ఫారం-6, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా కానీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. తమ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు విలువ, నమోదుపై చక్కగా వివరించడం పట్ల కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ వి. జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ప్రవీణ్, గౌస్ విద్యార్థులు పాల్గొన్నారు.

'అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి'

ప్రజాశక్తి-కడప అర్బన్/ కడప

బి.మఠం : ప్రతిజ్ఞ చేస్తున్న సిపిఎం నాయకులు శివకుమార్, పలువురు ప్రతినిధులు

ప్రతి విద్యార్థీ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు కదలాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మునగల సూర్యకళావతి అన్నారు. సమాన అవకాశాల సెల్ సంచాలకులు డా.ఎం.ఎం.వినోదిని ఆధ్వర్యంలో భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి సభ మానవీయ శాస్త్రాల భవనంలోని సెమినార్ హాల్లో మంగళవారం నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన విసి మాట్లాడుతూ తాను అంబేద్కర్ అభిమానినని, ఆయన పుస్తకాలు చదువుతూ ఉంటానని చెప్పారు. 64 మాస్టర్ డిగ్రీలు అందుకున్న అంబేద్కర్ 50 వేల పుస్తకాల గ్రంథాలయం ఆయనకు ఉండేదని గుర్తుచేశారు. కార్యక్రమంలో గౌరవ అతిథులు వైవీయూ పీజీ కళాశాల ప్రధానాచార్యులు కె. కృష్ణా రెడ్డి, గౌరవ అతిథిగా ఉప ప్రధానాచార్యులు టి.శ్రీనివాస్, డిఒఎ సంచాలకులు ఆచార్య కె. గంగయ్య, ఆచార్య ఎ.జి.దాము, పిఎస్ అండ్ పిఎ సహ ఆచార్యులు డాక్టర్ పార్వతి, డాక్టర్ సతీష్ బాబు, కెమిస్ట్రీ శాఖ విద్యార్థిని గాయత్రి , వీరాంజి, జగదీష్ , అశోక్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్.ఈశ్వరరెడ్డి , సీడీసీ డీన్ వై.సుబ్బరాయుడు, సమాన అవకాశాల సెల్ సభ్యులు డాక్టర్ గణేష్ నాయక్, డాక్టర్ కెఎస్వీ కృష్ణా రావు డాక్టర్ మృత్యుంజయరావు, డాక్టర్ పార్వతి, డాక్టర్ ప్రమీల మార్గరెట్, డాక్టర్ అంకన్న, అధ్యాపకులు, విద్యార్థులు, అలుమ్నీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. **డిఇఒ ఆధ్వర్యంలో..** నాటి, నేటి తరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శమని జిల్లా విద్యాశాఖ అధికారి చెప్పలి దేవరాజు అన్నారు. రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను మంగళవారం కడప నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంబేద్కర్ 66 వర్ధంతి కార్యక్రమం మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లం విజయభాస్కర్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు జోడు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, నగర ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప , జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, జిల్లా కార్యదర్శి సూర్యుడు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఆనందు, బీసీ నగర అధ్యక్షులు గోపాలకృష్ణ, నగర కార్యదర్శి, లోకేశ్వరి, అరుణ, గౌరీ, ప్రసాద్, ఆసిఫ్ ఖాన్, జయమ్మ, నాయకులు పాల్గొన్నారు. **బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..** జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తల లింగమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కొప్పుల శివ యాదవ్, యూత్ ప్రెసిడెంట్ సిఆర్ ఐ సునీల్ జయంత్, గౌరవాధ్యక్షులు గురుస్వామి, రాష్ట్ర కార్యదర్శి గువ్వల మధుసూదన మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు. **బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..** బహుజన సమాజ్ పార్టీ సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ జి వర కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బిఎస్‌పి కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొగిలి నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుడిసెనపల్లి ఓబయ్య, కడప జిల్లా పార్టీ అధ్యక్షుడు మొగలి నాగరాజు, నగర అధ్యక్షుడు డాక్టర్ జి వర కుమార్, డాక్టర్ ముని శేఖరం ఆర్టీసీ నాగయ్య , నార్ల ప్రసాదు, ఒంటిమిట్ట రాజేష్, జేష్టాది వసంతు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ల మండలకమిటీ సభ్యులు బీబీ, లూర్ధుమేరి, కుసులూరి రవి, ఆలమూరి వెంకటరమణ, బాలగురయ్య, జేమ్స్ పాల్గొన్నారు. మానవ హక్కుల పరిరక్షణ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. **చెన్నూరు :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్, కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాదిక్ అలీ, ఎస్‌టి సెల్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ కోరారు. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి దళిత నాయకులు యుగంధర్, వెంకటయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అంబేద్కర్ సేవా సమితి చైర్మన్ రామాంజనేయులు, పుల్లయ్య, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు నాగన్న వేర్వేరుగా అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, పార్లమెంటు ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, మండల ఉపాధ్యక్షులు వీరభద్ర, మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు. **మైదుకూరు :** భారత రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానికంగా ఉన్న ఆయన విగ్రహానికి మాల మహానాడు పట్టణ ఇన్‌ఛార్జి చిట్టిబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, శ్రీనివాసులు,పెద్దన్న, సునీల్, సూర్యమునిరెడ్డి, కిరణ్ రెడ్డి, నాగేంద్రరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద పలువురు ఘన నివాళులర్పించారు. మాల మహానాడు కారెం శివాజీ వర్గం ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కానాల రంగన్న, జిల్లా అధ్యక్షులు శ్రీకాల ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు కానాల సామెల్, మాజీ ఎంపిటిసి సత్యం, నియోజకవర్గం సాయి, మాల మహానాడు నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్‌సి రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ (షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం) ఆధ్వర్యంలో అంబేద్కర్ ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రగుడి చంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగులారపు యెహోషువ, జిల్లా లేబర్ వింగ్ ప్రెసిడెంట్ ఆగిలి సురేష్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు జల్లి ఓబులేసు, ప్రొద్దుటూరు మండల గౌరవ అధ్యక్షులు ఆకుమల్ల పురుషోత్తం, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పందిటి వినోద్, దళిత నాయకులు శ్రీపతి మనోహర్, రాంబాబు, మేకల అరుణ్‌కుమార్, మేకల హర్ష రవి పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పులివెందుల మార్కెట్ యార్డ్‌లో కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి తొండూరు మండల ఇన్‌ఛార్జి వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్నేహిత అమత హస్తం సేవాసమితి సేవలను గుర్తిస్తూ అధ్యక్షులు మొమ్మెల రాజు బృందం హరీష్, చాంద్‌బాషా, నరసింహలను వైఎస్ మధు, చిన్నప్ప, జడ్‌పిటిసి మహేశ్వర్‌రెడ్డి, రైడ్స్ సంస్థ త్యాగరాజు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు. పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పురపాలక చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, నాయకులు నివాళులర్పించారు. టిడిపి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తూగుట్ల రాఘవరెడ్డి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా రైతు ఉపాధ్యక్షులు మేకల విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు కొమ్మెర నాగరాజు, జిల్లా వాణిజ్య కార్య నిర్వాహక కార్యదర్శి నంబూరు నరసింహులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దశదిశ చూపిన గొప్ప దార్శినికుడు బిఆర్ అంబేద్కర్ అని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోసా మనోహర్ తెలిపారు. అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చింతల దానమ్మ, జిల్లా అధ్యక్షుడు లాజర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు. **ఉపాధ్యాయ సేవా కేంద్రంలో..** స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌జెయుపి నాయకులు వీరబ్రహ్మం, బిఈడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గజ్జల వేమనారాయణరెడ్డి, పిటిఎల్ఎ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ కలివెల రవిబాబు, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, పీటర్, నారాయణ, జ్ఞానేశ్వర్‌రావ్, ఓబులేసు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు రామయ్య, ఎపిఒ వసంతకుమార్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శివకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎద్దు రాహుల్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కలివేల రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్, మండల సహాయ కార్యదర్శి సందీప్, ప్రభాస్, సుదీప్, శ్రీధర్, చిన్న రాజశేఖర్, ధీరజ్ పాల్గొన్నారు.

ఫలించని సజ్జల వ్యూహం

ప్రజాశక్తి - చాపాడు

పి. మునిశేఖర్‌రెడ్డి

సీమ గర్జన కోసం ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కర్నూల్‌లో మకాం వేసినా వ్యూహం ఫలించలేదని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూలులో ఇటీవల నిర్వహించిన చంద్రబాబు పర్యటనకు ధీటుగా జరగాలని ఒక లక్ష మందికి ఏ మాత్రం తగ్గకుండా ఉండేందుకు అధికారాన్ని ఉప యోగించినా ఫలితంలేదన్నారు. ప్రజలు 20వేలకు మించలేదనన్నారు. రాయలసీమలో వైసిపి ప్రభుత్వానికి పతనం తప్పదని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. రాయలసీమపై సిఎంకు నిజంగా ప్రేమ ఉంటే పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలన్నారు. ఉన్న పరిశ్రమలు తరలిపోతుంటే చూస్తూ కూర్చోవడమేంటని ఆయన ప్రశ్నించారు. రాయలసీమ మీద ప్రేమ ఉంటే ఇకనైనా కపట ప్రేమలు మాని అభివృద్ధికి పాటుపడాలని పార్టీ తరపున సూచిస్తున్నామన్నారు.

సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక పీపుల్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు చలమయ్య, స్వర్ణ మహిళా మండలి డైరెక్టర్ మోహన్ సేవలను గుర్తించి వారికి ప్రశంసాపత్రాలు, మెమెంటోలను అంద జేశారు. స్వచ్ఛంద సేవా కార్యకర్తల దినోత్సవం సందర్భంగా ఈనెల 5న తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంగణం శ్రీనివాస ఆడిటోరియంలో సౌత్ ఇండియా (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి) స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చలమయ్య, మోహన్‌కు రీడో సంస్థ ప్రధాన కార్యదర్శి ఐలా ఈశ్వరయ్య ప్రశంసాపత్రాలతోపాటు మెమెంటోలను బహూకరించారు. ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ మమ్ములను గుర్తించినందుకు రీడో ప్రధాన కార్యదర్శి ఐలా ఈశ్వరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమాజంలో స్వచ్ఛంద సేవ చేయుటకు మాకు ఇంకా బాధ్యత పెరిగిందన్నారు. శక్తి వంచన లేకుండా సమాజ సేవ చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ప్రశంసాపత్రాలతో చలమయ్య, మోహన్

రోడ్డు మధ్యలో రంధ్రం, ఓ వైపు దెబ్బతిన్న వలసపల్లె వంతెన

ప్రమాదకరంగా వంతెన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని వలసపల్లి గ్రామ సమీపంలో వంకపై ఉన్న వంతెన ప్రమాదకరంగా తయారైంది. వంతెనకు పెద్ద రంధ్రం పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఎర్రగుంట్ల నుండి వలసపల్లి మీదుగా జువారి కర్మాగారానికి, ఆ వైపున ఉన్న పలు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలను ఈ వంతెనపై సాగిస్తుంటారు. వంతెన మధ్యలో పెద్ద రంధ్రం ఉండడం, అలాగే మరోవైపు వంతెన రోడ్డు విరిగిపోయింది. కారు వంటి వాహనాల రాకపోకలకు కష్టంగా ఉందని పలువురు వాహనచోదకులు వాపోతున్నారు. ద్వి చక్ర వాహనదారులు కూడా ఆదమరిస్తే ప్రమాదంలో పడినట్లే. తక్షణమే ప్రమాద సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. వెంటనే వంతెనకు పడిన రంధ్రాన్ని పూడ్చే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన కావడంతో దెబ్బతిందని, దీని స్థానంలో కొత్త వంతెన ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 17వ అఖిల భారత మహాసభలు డిసెంబర్ 13 నుంచి 16 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే మహాసభలు జయప్రదం చేయాలని మంగళవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ అఖిల భారత మహాసభలు 29 రాష్ట్రాలు, సెంట్రల్ యూనివర్సిటీ నుండి 1500 మంది ప్రతినిధులు వివిధ రంగాలకు చెందిన అతిధులు పలు దేశాల నుంచి విద్యార్థి నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పక్రుద్దీన్, మనోజ్ , రెడ్డిప్రసాద్, రాజు, పవన్, పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

03-05-37, మెయిన్ బజార్, పులివెందుల, వైఎస్ఆర్ కడప జిల్లా-516390, ఎ.పి. టెలిఫోన్:(08568-286327), ఇ-మెయిల్:

స్వాధీనతా ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్- 8(1)- స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పులివెందుల శాఖ (04521), కడప యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది **11.08.2022** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు & హామీదారులు:

1) శ్రీ అమీర్ ఖాన్ పఠాన్, (రుణగ్రహీత), తండ్రి ఖాదర్ ఖాన్ మరియు
2) శ్రీ పఠాన్ అంజద్ అలి ఖాన్ ఇరువురి నివాసం: డోర్ నం.3-5-234, ఇస్లాంపురం, పులివెందుల-516390 మరియు
3) శ్రీ ఇలియాస్ అలి ఖాన్ పఠాన్, తండ్రి మహబూబ్ అలి ఖాన్, డోర్ నం.3-5-118, ఇస్లాంపుర, పులివెందుల-516390 మరియు
4) శ్రీమతి పి. అల్లాబకష్ బేగం (చట్టబద్ధ వారసులు-భార్య), భర్త అమీర్ ఖాన్ పఠాన్, **నివాసం:** డోర్ నం.3-5-234, ఇస్లాంపురం, పులివెందుల-516390, కడప జిల్లా-516390 అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు అనగా., **రూ.5,04,763.30 పై.లు** (రూపాయలు ఐదు లక్షల నాలుగు వేల ఏడు వందల అరవై మూడు మరియు ముప్పై పైసలు మాత్రమే) **మరియు దానిపై వడ్డీ & ఖర్చు**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **02.12.2022న స్వాధీనంచేసుకున్నారు.**

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

సెక్యూర్డ్ అసెట్ వివరణ:

అమీర్ ఖాన్ పఠానర్ పేరున ఉన్న ఇస్లాంపురం, పులివెందుల వద్దగల 133చ.గ.లు (చట్టబద్ధ అభిప్రాయం ప్రకారం) లేదా 2.89సెంట్లు (వాల్యువేషన్ రిపోర్టు ప్రకారం) గల డోర్ నం.3-5-234గల ఇంటి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** బి. మహబూబ్ బాష ఇల్లు, **పడమర:** పఠాన్ ఇబ్రాహీం ఖాన్ & అలి ఖాన్ ల సైటు, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** దొడ్డి దారి.

తేదీ: 02-12-2022.
స్థలం: కడప.

సం.అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున